# ★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 4-122, SUNDAR NAGAR,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 3 సంచిక : 1 ఎడిటర్ : వై. కనకరాజు 2008 ఆగష్టు 16-30 పేజీలు : 8 వెల : రూ. 5/-

**★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




*ప్రియమైన దేవుని వారలారా!*

దేవుని ప్రేమామయునిగా ఆస్తికులైన వారు నమ్ముదురు. దేవునికి మనపై గల ప్రేమను కొల్చుటకు సాధనమైనా, వర్ణించుటకు మాటలైనా లేవని ఆయన మనపై చూపిస్తున్న ప్రేమను గుర్తించువారెవరైనా ఇట్టే గ్రహించవచ్చు. దేవుడు మనందర్ని తనవలె స్వతంత్రుల్నిగా చేయుటనుబట్టే మనపై ఆయన చూపిన ప్రేమను గ్రహించగలం. ఎలాగనగా ఏ యజమాని కూడా తన కోసము ఏర్పరచుకొన్నవారు స్వతంత్రులుగా జీవించుటకు వేరైనప్పుడు ఒకింత బాధపడుట చూస్తుంటాం. ఇది లోక విధితమే. దాన్నే స్వాతంత్ర్యంగా మనం భావిస్తే... ఆ స్వాతంత్ర్యం కోసమే లోకంలో ఎన్నో ఉద్యమాలు జరుగుట చూస్తున్నాం. దేవుడు మనల్ని తన పోలికాస్వరూపాలతో స్వతంత్రుల్నిగా చేసారని బైబిలు చెప్పుటను బట్టి మనం ఆయనను స్తుతిస్తూ జీవించాలి. భూమిపై ఎన్నో జీవరాసులున్నను మానవునికున్నంత స్వాంతత్ర్యత మరిదేనికీ లేదని మనకు తెల్సు. ఎందుకంటే మనం దేవుని పోలికాస్వరూపాలం గాబట్టి. దేవునికి స్తోత్రము. మానవులందరు దేవుని బిడ్డలు, ధన్యజీవులు, సృష్టిలో ప్రధములు అంటుంది బైబిలు.

**★ ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్య వాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను.**

అందువల్ల మానవులకున్నంత స్వేచ్ఛా స్వాతంత్ర్యములు సృష్టిలో మరే జీవిలోను కానరావు. ఇట్టి గొప్ప స్వాతంత్ర్యము కలిగిన మనం కుల, మత, జాతి ప్రాతిపదికన ఒకరి కొకరం దూరమైపోవుట బాధాకరం. ఒకరిపై ఒకరు విద్వేషాలు వెదజల్లుకొనుట మన యందున్న దేవుని ప్రేమను కోల్పోవుటే సుమా! అందువల్లే అనేకులు దేవుని ప్రేమను వీడి తమ బ్రతుకుల్లో ఉగ్రతకు చోటిచ్చి రాక్షసులవలే మారిపోతున్నారు! దీనంతటికి కారణం... ఎవరికి వారు తమ పొరుగు వారిని తమ సాటివారిగా భావించకపోవుటే ననిపిస్తుంది. అనేకులు తమ పొరుగు వారిని ఏదో ఒక కులానికో, జాతికో లేక మతానికో సంబంధించిన వారిగా చూస్తున్నారే గాని మనందరం దేవునికి బిడ్డలం అందరూ సమానమే అన్న భావనకు రాలేక పోతున్నారనియు గ్రహించవచ్చు. అట్టి భావన కలవారిలో దేవుని ప్రేమ ఎలా నిలుస్తుంది? ఎలా పరిపూర్ణమవుతుంది? ఆలోచించాలి!

**★ మనమొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచి యుండును; ఆయన ప్రేమ మన యందు సంపూర్ణమగును. దీని వలన మనము ఆయనయందు నిలిచి యున్నామనియు ఆయన మనయందున్నాడని తెలిసికొనుచున్నాము.**

పై లేఖనం మన జీవనవిధానం ఏ విధంగా ఉండాలో తెలియజేస్తుంది. తద్వారా దేవుని వారముగా మనం పరిగణింపబడ తామనియు తెలుపుతుంది.

*(వచ్చే సంచికలో......)*

## తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక




*ప్రభువునందు ప్రియులకు!*

**క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకొ కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్ధనా సహకారాలు ఎంతైనా అవుసరం. అమూల్యమైన ఓ గొప్ప మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకును ప్రార్థించుడి. మీ ప్రేమను బట్టి ....**

**దేవునికి స్తోత్రము**

# సచివాలయంలో ప్రార్ధనా మందిరం ప్రారంభించిన వై.ఎస్.



హైదరాబాద్ : సచివాలయంలో క్రైస్తవ ప్రార్దనా మందిరాన్ని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శనివారం ప్రారంభించారు. దీంతో ఇప్పటి వరకు హిందు, ముస్లిం ప్రార్దనాలయాలు మాత్రమే ఉన్నసచివాలయంలో క్రైస్తవులకు ఓ మందిరం ఏర్పాటైంది. ఎల్ బ్లాక్ పక్కనే దీనిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ మట్లాడుతూ... క్రైస్తవుల కోసం తమ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.దేశంలోనే తొలిసారిగా క్రైస్తవులు జెరూసలేం సంద....నకు అవకాశం కల్పిస్తూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ఈ ఎ.్క.కం ద్వారా ఈ ఏడాది వెయ్యి మంది క్రైస్తవులకు రూ.20 వేలు చొప్పున ఆధ్యాత్మిక కేంద్రాల పర్యటనకు అవకాశం కల్పిస్తున్నామని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వివరించారు.

## క్రైస్తవనాడు ఆహ్వానం

పాఠకులకు మరియు కాపర్లకు ఓ విన్నపం!
మీరు విశాఖ వారైనా, దూరప్రాంతాలవారైనా
మీకిదే మా ఆహ్వానం!!
మీ రాక, మీ ప్రార్థనలు మాకు ఆశీర్వాదం

**ప్రతీ నెల 20 తేదీన హెడ్ కార్యాలయం వద్ద ప్రార్థన జరుగుతుంది. అవకాశం ఉన్నవారు పాల్గొనాలని తెలియజేస్తున్నాం**

H.O. : D.No. 4 -122, SUNDAR NAGAR,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040
Cell : 9490266640, 9346960601, 9292006116,

**పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న వాక్యాన్ని నెరవేరుస్తూ ప్రేమతో చందాలు పంపి క్రైస్తవనాడును బలపరుస్తున్న మీకు మా వందనములు**

**ఇదీ ప్రశ్న మీ సమాధానమేంటి?** 2 లో...

**ఆరోగ్య శ్రీ కి ప్రపంచ ఖ్యాతి** 3 లో...

మూడో సంవత్సరంలోకి వచ్చేసాం! మీ ప్రార్థన సహకారాలు మరెంతో అవుసరం. జ్ఞాపకంగా మా కొరకును ప్రార్థించుడి

**చందమామా మేమూ వచ్చేస్తున్నాం!** 2 లో...

**పరలోకపు పేరడీ కథలు** 7 లో...




# ★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

*అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయం మేరకు బైబిలుపై క్రైస్తవ, క్రైస్తవేతరులకున్న సందేహాలు ప్రశ్నల రూపంలో ఇవ్వబడుతున్నాయి. జవాబు తెలిసిన వారు వివరంగా లేఖనాధారము చేసుకుంటూ వ్రాయండి. అవి రాబోవు సంచికల్లో ప్రచురిస్తాం. తద్వారా అనేకులకు జవాబులు తెలిసి సేవలో బలంగా వాడబడతారు. మేమిచ్చిన ప్రశ్నలే కాకుండా మీ మీ ప్రాంతాల్లో మీకు వినికిడిలో కొచ్చిన ప్రశ్నలు మరియు తెలిస్తే వాటికి జవాబులు మాకు వ్రాయండి. సంతకం చేసిన మీ ఫోటో, అడ్రసు, ఉంటే ఫోన్ నెంబరు తప్పని సరిగా పంపండి. వాటిని కూడా మీ జవాబుతో లేక ప్రశ్నలతో పాటు వీలైతే ప్రచురిస్తాం.*




## ఇప్పటి వరకు మా వినికిడిలో కొచ్చిన ప్రశ్నల్లోకొన్నిటిని ఇక్కడిస్తున్నాం


- ఆదికాండం మొదటి అధ్యాయం 1,2 వచనాల ప్రకారం ఇప్పుడున్న సృష్టికి ముందు మరో సృష్టి ఉన్నదని కొంతమంది బోధిస్తుంటారు! నిజమేనా?
- ఆదికాండం ఆరవ అధ్యాయం 4వ, వచనంలో ప్రస్తావించబడిన "దేవుని కుమారులు నరుల కుమార్తెలు" ఎవరు?
- ఆదికాండం నాల్గవ అధ్యాయం 4,5, వచనాల్లో హేబేలును, హేబేలు అర్పణను దేవుడిష్టపడినట్లు కనబడుతుంది. కయీనును, కయీను అర్పణను దేవుడిష్టపడనట్లు ఉంది. దేవుడలా ఎందుకు వారి విషయంలో తేడా చూపించారు?
- సృష్టియావత్తును దేవుడు కేవలం మాటతో ఆరుదినాల్లో కల్గించినట్లు బోధిస్తుంటారు. సృష్టిని చేయడానికి దేవునికి ఆరు దినాలు అవుసరమా?
- సృష్టిని గూర్చి ఆదికాండం మొదట్లో మాటతో కల్గించినట్లు కన్పడగా, 2వ అధ్యాయంలో దేవుడు పనిచేసినట్లు కన్పడుతుంది! ఇంతకూ దేవుడు సృష్టి అంతటిని మాటతో కల్గించారా? లేక పనిచేసి కల్గించారా?
- ఆదికాండంలో మొదటగా "దేవుడు" అని వ్రాయబడింది. తర్వాత వచనంతో "దేవునిఆత్మ" అని వ్రాయబడింది. ఆ తర్వాత మరలా దేవుడనే వ్రాయబడింది. ఎందుకలా ఉంది?
- మత్తయి సువార్తలో వంశావళిని గూర్చిన ప్రస్తావనలో పురుషులు పురుషుల్ని కన్నట్లు వ్రాయబడింది. అదేచోట పురుషులు స్త్రీల ద్వారా కూడా కన్నట్లును వ్రాయబడింది. అలా వేర్వేరు వివరణ వంశావళిలో ఎందుకుంది?
- యేసు పశువుల పాకలో పుట్టారా? జ్ఞానులు యేసుని దర్శించినదెక్కడ?

మీరు ప్రశ్నాజవాబులు పంపాల్సిన చిరునామా: **Y.KANAKA RAJU,** POST BOX - **1635,** AKKAYYAPALEM, VISAKHA-530 016

# చందమామా మేమూ వచ్చేస్తున్నాం!

## చంద్రయాన్-1 ప్రయోగించనున్న భారత్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టనున్న చంద్రయాన్-1లో 11 పరికరాలు ఉన్నాయి. ఇందులో అయిదు స్వదేశీ 6 విదేశీ పరికరాలు ఉన్నాయి. అమెరికాకు చెందిన రెండు పరికరాలు, స్వీడన్, బల్గేరియా, జర్మనీ, ఇంగ్లాండ్ దేశాలకు చెందిన ఒక్కొక్కపరికరం ఇందులో ఉన్నాయి. చంద్ర యాన్‌ను పోలార్ శాటి లైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ) ద్వారా నింగిలోకి పంపనున్నారు. చంద్రయాన్ ఉపగ్రహ పరిమాణం 1.5 ఘనపు మీటర్లు, కక్ష్యలో దీని బరువు 525 కిలోలు ఉంటుంది. దీని జీవితకాలం రెండేళ్లు. చంద్రయాన్ అంచనావ్యవం రూ.386 కోట్లు. బెంగుళూరు సమీపంలో 100 కోట్ల డీప్ స్పేస్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసారు.



# ఆరాధనామూర్తి

బ్రదర్ జాషువా గూటం
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, కాకినాడ

*(జూన్ 1-15 సంచిక తరువాయి....)*

పేతురు దేవునిచే ఏర్పరచుకొనబడనవాడని అతడెరుగును. రక్షకుడైన యేసుక్రీస్తును గూర్చి మరింత విపులముగ వినునట్లు కొర్నేలి దేవుని దూత ఆజ్ఞానుసారముగ పేతురును తన యింటికి పిలిపించెను. అయితే పేతురు అతని యింటికి రాగానే కొర్నేలీ తనకున్న గౌరవమును మిన్నగా ప్రకటింపనెంచి అతని పాదములపై పడెను. అయితే పేతురు పరిశుద్ధాత్మ ద్వారా "లేచి నిలుపుము, నేను కూడ నరుడనే" అని పలికెను. ఇంకొకమాటలో మానవుడు సాటి మానవుని ఆరాధించుటను దేవుడు ఖండించెనని మనము గ్రహించుకొనవలసి యున్నది (అపొ.కా.10:26)

పైన చెప్పుకొనిన మూడింటిని మనము ఆరాధింపరాని యెడల, దేవుని దూతలను ఆరాధింపవచ్చునా? అపొస్తలుడైన యోహాను ఒకమారు దేవునిదూతను పూజించుచు నమస్కరింప మొదలిడగా, అతడు తిరస్కరింపబడెను. ఈ విషయమై యోహాను ఇట్లు వ్రాయుచున్నాడు. "యోహానను నేను ఈ సంగతులను వినినవాడను, చూచినవాడను. నేను విని చూచినప్పుడు వాటిని నాకు చూపుచున్న దూతపాదముల యెదుట నమస్కారము చేయుటకు సాగిలపడగా, అతడు వద్దుసుమీ, నేను నీతోను ప్రవక్తలైన నీ సహోదరులతోను ఈ గ్రంధమందున్న వాక్యములను గైకొనువారితోను సహదాసుడను. దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను'' (ప్రక. 22:8-9). అలాగని మనము సాతానునిన సేవింపరాదండి! సాతానుడు దైవ వ్యతిరేకి. దేవుని కుమారుడైన యేసుక్రీస్తుపై తన అస్త్రముల నతడు ప్రయోగింపయత్నించె నొకసారి. అయితే "సాతానా పొమ్ము. ప్రభువైన నీ దేవునికి మొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడి యున్నదని'' చెప్పి క్రీస్తు వానిని ఖండించెను (మత్త 4:10).

ఇంతవరకును మానవులు ఆరాధించు ఆయా సంగతులను మనము పరిశీలించి యుంటిమి. ప్రభువైన దేవుని తప్ప మరి ఎవనిని మనము పూజించి, సేవింపరాదని నేర్చుకొంటిమి. దైవ మానవ సృష్టములను కొనా, సాటి మానవుని కాని, దేవదూతను కాని, చివరకు సాతానునికాని మనము ఆరాధించరాదని గ్రహించితిమి. అయితే బైబిలు బయలుపరచు దేవుడు ఏమి పలుకుచున్నాడో ఇప్పుడు విందము. నిర్గమకాండము 20వ అధ్యాయము 2వ వచనము నుండి 6వ వచనము వరకు చదువుదము "నీ దేవుడైన యెహోవాను నేనే... నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని, క్రింద భూమియందే గాని, భూమి క్రింద నీళ్ళయందేగాని యుండుదేని రూపమునయినను, విగ్రహము నయినను నీవు చేసికొనకూడదు. ఏలయనగా నీ దేవుడైన యెహోవానగు నేను రోషము గల దేవుడను. నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు, నన్ను ప్రేమించి, నా ఆజ్ఞలను గైకొనువారిని వెయ్యి తరముల వరకు కరుణించువాడనై యున్నాను.'' వరమందున్న అట్టి నిజదేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెనని ఆయన మనకు బోధించెను. నిజానికి బైబిలు బయలుపరచు దేవుడు నిజమైనవాడే. "దేవతలనబడిన వారును ప్రభువులనబడిన వారును అనేకులున్నారు. మనకు ఒక్కడే దేవుడున్నాడు. అయితే అందరి యందు ఈ జ్ఞానములేదుని'' పరిశుద్ధాత్ముడు పౌలు ద్వారా పలికెను (1 కొరింధి 8:5-7). సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవమని యేసుక్రీస్తు చెప్పెను (యోహా 17:3).

గనుక ప్రియమిత్రుడా! నీ ఆరాధనమూర్తి యెట్టివాడు? ఆయన సజీవుడైన దేవుడా? కానియెడల నీవు తప్పక బైబిలు గ్రంధమును పఠించుము. నీవు దేవుని నారాధించుచున్న యెడల, ఆ దేవుడు బైబిలు చెప్పునట్టి సజీవుడైన దేవుడు కానియెడల, నీ ఆరాధన వ్యర్థమని గ్రహించుము. ఇదియే నా ప్రేమ పూర్వకమైన హెచ్చరిక!

*(తదుపరి సంచికలో..)*

వేదవాణి సౌజన్యంతో....

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ప్రకటనదారులకు మరియు చందాదారులకు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116

మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా: రూ. 200/-* అర్ధసంవత్సర చందా: రూ. 100/-*

*Address : Editor, **CHRISTAVANAADU,** 4-122, Sundar Nagar, Adarshnagar, Visakhapatnam-530 040. Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

*ఉచితంగా శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంధమైన బైబిల్లోవి

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

క్రైస్తవనాడు ప్రారంభంనుండి వచ్చిన పేపర్లు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.300/- మాత్రమే.(ఒక సంవత్సరానికి) ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :3 సంచిక :1 16-31 ఆగష్టు, 2008

☆ ☆ ☆

# కాలం గాయాన్ని మాన్పుతుందా?

ఎక్కడ చూసినా బాంబు పేలుళ్ళే. కకావికలమవుతున్న జీవనవిధానం.అంతటా వీటిని గూర్చియే చర్చలు. బాధాతప్త హృదయాల్లో బాధితులరోదన. నాయకుల ఖండనలు, ప్రతి పక్షాల విమర్శలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఛిద్రమైన బతుకుల దృశ్యాలు, వాటిపై విశ్లేషణలు. ఇవన్నీ కొన్నాళ్ళే ! ఏమంటే... కాలం గాయాన్ని మాన్పుతుందంటారు!? గాయం మానినా మచ్చమిగల్దా? ఆలోచించాలి. అసలు మచ్చేలేని జీవితం గడపాలని కోరుకొనుటే మానవత్వమని, అందుకు సంబంధించిన విధంగా దృఢ సంకల్పంతో జీవితాన్ని మలచుకొంటే దైవత్వాన్ని ఆస్వాదించవచ్చనే పెద్దలమాట మనకు శిరోధార్యం కావాలి. కాలం గాయాన్ని మాన్పుతుందనుకోకుండా గాయపడే విధంగా గాని, గాయపర్చే విధంగా గాని మనమైనా మన బిడ్డలైనా ఉండకుండేట్లు జాగ్రత్త పడుట ఎంతైనా అవుసరం. అందుకు తల్లిదండ్రులదే భాధ్యత అని గుర్తించాలి. తల్లి తండ్రులేమి చేయుట చూస్తే బిడ్డలదే చేస్తారన్న బైబిల్ లేఖనాన్ని అనుక్షణం గుర్తుంచుకోవాలి. నలుగురికి ఉపయోగపడే విధంగా మన బ్రతుకుల్ని మలచుకొంటుంటే చిన్ననాట నుండి దాన్ని చూసి పెరుగుతున్న బిడ్డలయందు అట్టి మనస్సే కలిగి వారు ఆలాగుననే జీవిస్తారన్నది నూటికి నూరుపాళ్లూ నమ్మదగినదే! లోకమంతా ఈ సూత్రాన్ని అవలంభిస్తే పైన చెప్పుకొన్న బాంబుల పేలుళ్ల తద్వారా మరణకాండలు సంభవించుటకు అవకాశమెక్కడ? ఆలోచించండి. లోకంలో జీవించినంతకాలం ఎవరైనా మనం చేసిన తప్పిదం వలన ఎదుటివారికి గాయమైతే కొంతకాలానికి వారే దాన్ని మర్చిపోతార్లే అనుకోరాదు. కాలం గాయాన్ని మాన్పించవచ్చు నేమోగాని మచ్చను మిగుల్చుతుందని గుర్తెరగాలి. ఆ మచ్చ జీవించినంతకాలం ఉంటుందని గుర్తిస్తే ప్రతివారు మానవత్వాన్ని అధిగమించి దైవత్వంలోకి సాగిపోతారు. అప్పుడు భూలోకమే దైవనిలయాలైన మానవ దేహాలతో పరలోకంగా మారుతుందనుట అతిశయోక్తి కాదు. ఇది ముమ్మాటికీ నిజం. అదే లేఖన సత్యము.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

**ప్రార్ధనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**భూమిని గూర్చి**

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట...

బైబిల్ × సైన్స్ 32


"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

సేకరణ, వివరణ : వై.ఎల్.రవిరాజు

**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

*(గతసంచిక తరువాయి....)*

భూమి మీద దేవుడు నరులను తన రూపంలో తన పోలికచొప్పున పుట్టించి తన కోసం తన పిల్లలు బ్రతాకాలని స్వతంత్రులుగా చేసారు. దానిని అనుకరించని మానవుడు ఎన్నో ప్రయోగాల పేరిట భూమిని చిధ్రం చేస్తున్నారు. ఫలించి అబివృద్ధి చెందమని దేవుడు నరులకు చెప్తుంటే నాశనం చేయటానికి పూనుకుంటున్నారు. భూమిని ఎంతో సుందరంగా తీర్చిదిద్ది మన బ్రతుకు నిమిత్తం. సరిపడగలిగినవన్ని భూమిపై ఏర్పరిచి ఇది లేదు అని చెప్పటానికి విలులేకుండా అన్ని మన ముంగిట్లో సమకుర్చారు దేవుడు. ఇవ్వన్ని అనుభవిస్తు తిన్నది ఎక్కడనుండి వస్తుంది, ఎలా వస్తుంది, ఎందుకు వస్తుంది అనే కనీస ఆలోచన లేకుండా నరులు భూమిపై జీవించుట ఒకింత ఆశ్చర్యమే. మానవ యేదస్సు పెరుగుతున్న కొలది దేవుడు లేడనే భవనకు రావటం ఇంకా ఆశ్చర్యం. మానవులు దేవుని విషయంలో పరిపూర్ణ స్థితికి వెళ్తారనే ఆలోచనతో దేవుడు మనకు కళ్ళను ఇచ్చి వాటితో చూసి ఆలోచింప జేద్దాం అని అనుకుంటున్న తరుణంలో దేవుని స్వహస్తాలతో చేసిన ఈ సృష్టిని అనుభవిస్తు మైమరిచిపోతున్నరే తప్ప ఆలోచించేవారు కరువైనారు ఈ జగతిలో. దేవుడు లేడనే వారు కొందరైతే దేవుని కణాన్ని కనుకుందామన్న వారు మరికొందరు. ఇటువంటి పరిస్థితిలో ఉన్నారు. మానవులు. వీరికి దేవునికోసం తెలియజేయువారు కారువైయ్యారనే అనిపిస్తుంది. ఎందుకంటే దేవుని కోసం సంక్షిప్తంగా చెప్పేవారే అక్కడ ఉంటే నేడు ఇటువంటి పరిశోధనలు జరిగుండేవే కావు. ఎప్పటికప్పుడు కొత్తదనం కోరుకునే ప్రజలు దేవున్ని మాత్రం ఒక సరిక్రొత్త కోణంలో మాత్రం చూడలేకపోతున్నారు. పాత పద్దతులనే పాటించుట విచారకరం. ఈ లోక విషయంలో



ఎంతో అభివృద్ధి చెందిన వారు దేవునిని మాత్రం ప్రక్కన పెట్టటం ఎంతవరకు న్యాయం. దేవునిని ఒక క్రొత్త కోణంలో చూపించాలనే ఉద్ధేశ్యంలో 2000 సంవత్సరాల క్రితం ఒక మహానుభావుడు భూమిమీదకి వచ్చారు. ఆయనే క్రీస్తుయేసు. ఆయన ప్రకటించిని ప్రతి విషయం కూడా దేవుని మహిమనుద్ధేశించి చెప్పినవే. వాటికి ఆనాటి ప్రజలు ఆశ్చర్యపడిరి అని పరిశుద్ధ గ్రంధమైన బైబిలు సాక్ష్యమిస్తుంది.

**(ఇంకావుంది)**

క్రైస్తవనాడు యాజమాన్యం నుండి మరో అక్షర దైవోపదేశ, సమసమాజ వార్తా మణిహారం.
తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే రూపకల్పనతో రాబోతున్న అమూల్య మాసపత్రిక




ప్రార్థించండి ! ప్రోత్సహించండి !! దైవ 'ఆశీర్వాదం' పొందండి !!!

# ఆరోగ్యశ్రీ కి ప్రపంచ ఖ్యాతి!!

- 'బిజినెస్ వీక్' తాజా సంచికలో ప్రత్యేక కథనం
- ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదని ప్రశంస



రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఆరోగ్య భద్రత కల్పించే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ ఆరోగ్యశ్రీ పథకానికి అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. అమెరికా లోని న్యూయార్క్ నుంచి వెలువడే బిజినెస్ వీక్ తాజా సంచికలో ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనియాడుతూ ప్రత్యేక కథనం ప్రచురితమైంది. పేదలందరికీ ఖరీదయిన వైద్యం అందించడానికి ప్రభుత్వం పథకాలు అమలు చేయడం అరుదైన విషయమని, ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి ఆధునాతన వసతులు సమకూర్చుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం ఉపకరించిన వైనాన్ని ప్రస్తావిస్తూ కథనాన్ని ప్రారంభించారు. ఇంత పెద్ద సంఖ్యలో పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న పథకం ప్రపంచంలో ఎక్కడా లేదు. అని పేర్కొంది ప్రభుత్వ నిధులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మేలవించి మారుమూల ప్రాంతాలకు సైతం సంచార వైద్యశాలల ద్వారామెరుగైన చికిత్స అందిస్తున్నారని కొనియాడింది. రాబోవు రోజుల్లో వై.యస్. మరెన్నో ప్రజోపయోగ పథకాలను ప్రవేశపెట్టాలని ప్రార్ధిద్దాం.

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

**(ఇంకావుంది)**

అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము. చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమ పర్చితిని.'' - (యోహాను 17 : 5) పునరుత్థానుడైన యేసును గూర్చి అపో... పేతురు కూడ ఈ విధంగా చెప్పెను. - " మీరు మ్రానున వ్రేలాడ దీసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను. ఇశ్రాయేలునకు మారుమనస్సును పాపక్షమాపణను దయచేయుటకై దేవుడాయనను అధిపతినిగాను రక్షకునిగాను తన రక్షిణ హస్తబలము చేత హెచ్చించి యున్నాడు.'' (అ.కా 5:30-31) - ప్రార్థనకు జవాబివ్వటానికి ఏ ఏ విధులు నిర్వహించాలో వాటన్నిటిని ఆయన నెరవేర్చారడు కనుక యేసు చేసిన ప్రతి ప్రార్థనకు దేవుడు జవాబు దయచేసెను.

ఎనిమిదవది ప్రభువైన యేసు సంఘమును గుర్చి ప్రార్థన చేసెను. ఆయన ఈ విధంగా ప్రార్థించెను. - "వారికి నీ వాక్యమిచ్చియున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును. నీవు లోకము నుండి వారిని తీసికొనిపొమ్మని ప్రార్థించుట లేదు. కాని దుష్టుని నుండి వారిని కాపాడమని ప్రార్థించుచున్నాను. నేను లోక సంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము నీ వార్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని. వారు సత్యమందు ప్రతిష్ట చేయబడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ట చేసికొనుచున్నాను. మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ! నాయందు నీవును నీయందు నేనును ఉన్న లాగున వారును మనయందు ఏకమై యుండ వలెనని వారి కొరకు ప్రార్థించుచున్నాను.'' - (యోహాను 17 : 14-21).

తొమ్మిదవది ప్రభువైన యేసు ఆశక్తితోను లోతైన అనుభవముతోను ప్రాధేయ పూర్వకమైన ప్రార్థనలు చేసెను. - "శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను, కన్నీళ్ళతోను తన్ను మరణము నుండి రక్షించగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను.''-(హెబ్రీ 5:7)

పదవతి ప్రభువైన యేసు తన ప్రజలకు ప్రాపర్థన చేయుట బోధించెను, ప్రార్థన చేయుమని ఆజ్ఞాపించెను. ఆయన తన శిష్యులతో చెప్పిన మాటలు ఈ విధంగా ఉన్నవి. అందుకాన - "మీరు ప్రార్థన చేయునప్పుడు తండ్రీ! నీ నానమము పరిశుద్ధపరచబడును గాక! నీ రాజ్యమువచ్చును గాక!...'' (లూక 1:2-13) ఆయన కోత పనివారిని గూర్చి ప్రార్థించుమని చెప్పెను. (మత్తయి 9:37,38) - "కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు. తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుకడని శిష్యులతో చెప్పెను.'' - యేసు ప్రార్థించుటే కాదు ప్రార్థించుమని ప్రజలకు ఆజ్ఞాపించెను. ఈ దినాలను గూర్చిన ఆయన ఆశ ఏమిటంటే ప్రార్థించే మనుషులతో పాటు, ప్రార్థించే విధానాన్ని ఇతరులకు బోధించి, ప్రార్థనా యోధులను

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

తయారుచేసి, ప్రార్థన అనే కళాకారులను తయారు చేసే వ్యక్తులు ఆయనకు కావాలి అనేదే.

పదకొండవది ప్రార్థన ఉపవాసం కవలలు వంటివని ప్రార్థనా పరుడైన యేసు ఎరిగియుండెను. ఆయన స్వయముగ ప్రార్థన ఉపవాసమును అభ్యసించెను. ఆయన శిష్యులు కూడ అదే చేసిరి. విజయవంతమైన సంఘము కూడ ప్రార్థన, ఉపవాసం అభ్యసించునదై ఉండవలెను.

ఆఖరుగా ప్రార్థనాపరుడైన యేసయ్య గురించి నేను చెప్పబోయే దేమిటంటే, సజీవుడుగా ఆయన ఉన్నప్పుడు ప్రార్థనా శక్తితో జీవించెను. ప్రార్థనా శక్తితో మరణించెను ఆయన చెప్పిన ఆఖరు మాట - "అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన ఈలాగు చెప్పి ప్రాణము విడిచెను". - (లూక 23:46). ఆయన ఆఖరు ఆరాధనా ప్రార్థనలో ఆయన దేవుని యొక్క ఆంక్షలన్నీ కూడ సంపూర్ణంగా నిర్వహించిన ప్రతి ప్రార్థన తప్పకుండా జవాబు పొందగలదు అనునదియే.


ఈ విధంగా ప్రభువైన యేసు ప్రార్థనా జీవితం మనకు మహత్తర మాదిరి యైయుండెను. మనము ఆయనను



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

వెంబడించి, ప్రార్థనా బడిలో ఆయన పాదముల యొద్ద ప్రార్థనా పద్దతి నేర్చుకొందము. మీ తరుపున నా ప్రార్థన ఏమిటంటే ప్రార్థించే విధానం తమకు తెలియదని ఒప్పుకొని, మహిమ గల ప్రభువు దగ్గర (ప్రభువా మాకు ప్రార్థన నేర్పుమని) ఆయనను అడుగగలగాలి. ఆ విధంగా చేసినప్పుడు, మనలో కార్యసాధకమైన ఆయన శక్తి అనగా పరిశుద్ధాత్మ మన బలహీనతలలోను, అజ్ఞానములోను మనకు బదులుగా విజ్ఞాపన చేస్తూ, మనకు ప్రార్థనను నేర్పుచూ, ఇతరులకు ఈ పరిశుద్ధమైన ప్రార్థన నేర్పువారినిగా తయారు చేయును గాక!

**(ఇంకావుంది)**




**పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు**

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు**

**క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు**

**ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!**

★ కనుసైగ చేయువాడు వ్యధ పుట్టించును



# చాకిరేవు

- ఎడిటర్

# సేవకులా? ఇంటి పనివాళ్లా?!

**సేవకులమంటారు. సేవే ఉండదు! ధనవంతుల చుట్టు తిరుగుతుంటారు. ధనవంతుల్ని విడువరు! యెడబాయరు!! ఈకోవలో మీరున్నారేమో జాగ్రత్తసుమండీ!!!**

ప్రభువునందు ప్రియులకు,

**నే**టి దినాల్లో సేవకులమని, ఒకప్పుడు?(ఇప్పుడుకాదా!) ఘనమైన సేవ చేసేవాళ్లమని చెప్పుకుంటున్న వారెందరో కనబడ్తుంటారు. ఇటువంటి వారెందర్నో మీరిప్పటికే చూసుంటారు. వారిమాటల్లోనే వారేపాటివారో మనం ఇట్టే గ్రహించొచ్చు. "ఒకప్పుడు" ఘనమైన సేవ "కొండాకోనల్లో" చేసామంటారు. అంటే ఇప్పుడు చేయట్లేదనే మనం గ్రహించాలి. సేవచేసేవారికి ధనవంతుల ఇండ్ల యొద్ద పనేంటి? ఆలోచించాలి. దేవుని సేవకు ధనం అవుసరమే కాదనలేం. కానీ ధనవంతులై, సేవాభారం కలిగిన క్రైస్తవులను సేవలో పాలివారను చేయొచ్చు. అది సేవకు బలం చేకూర్చవచ్చు గాక. కానీ అదే పనిగా వారింట్లో, వారితో పాటే తిరుగుతూ వారికి పనివాళ్ళలా ఉండాల్సిన అవుసరత ఉందంటారా? అలా వారివెంటే ఉంటూ "తమ పబ్బం" గడుపుకునే వారెందరో ఉన్నారని విశ్వాసులే అనేక చోట్ల చెబుతుంటారు. ఇది చాలా బాధాకరం. అటువంటి వారేమి సేవచేయగలరు? వారికి తమ బ్రతుకులను గూర్చి కించిత్ సిగ్గైనా కలుగదా? అని అనేకులు ప్రశ్న. ఎవరైనా వారినే అలా ప్రశ్నిస్తే వారికి బదులేమి ఇస్తారు? అని కూడా విశ్వాసుల్లోనే ఎందరో అంటుంటారు. అటువంటి విశ్వాసులే అడిగితే వారి దగ్గర జవాబుంటుందా? ఆలోచించాలి. అటువంటి సేవకులందరూ సాతాను సంబంధులే! వారిని వెంట తిప్పుకొనువారును సాతానుకు ప్రధాన దూతలే!! ఈ విషయం మనం స్పష్టంగా గ్రహించవచ్చని లేఖనాలయందు నిష్ణాతులైన వారు చెబుతుంటారు. లేఖనాలు, అందున్న దేవుని ఆలోచనలు ఒకవేళ వీరికి అర్థంకాక వీరు ధనవంతుల వెంటే తిరుగుతూ వారిని బుట్టలో వేసుకొని తమ బ్రతుకులను నిర్వీర్యంగా బ్రతకాల్సిన అవుసరమే ఉండదనేది పండితుల వాదన. అలా బ్రతుకుల్ని వెల్లబుచ్చే వారికి దేవుడన్నా, దేవుని పనియన్నా భయంలేనివారిగానే మనం భావించొచ్చు. అటువంటి దైవకార్య వ్యతిరేకులకు దూరంగా ఉండుట "సద్భక్తులకు" మంచిది. తద్వారా దేవునియందు భక్తి, ఆసక్తి గలవారు దేవునికి మరింత ప్రియులవగలరు. ధనవంతుల ఇండ్లంట బ్రతుకులు వెళ్ళదీస్తున్న వీరిని కదిపితే ఆ ధనవంతున్ని పొగడుటకే వీరి పనికిమాలిన జ్ఞానం వాడుతుంటారు. వీరి నోటంట క్రీస్తును గూర్చిన మాటలేరావు. నోరు విప్పితే చాలు ఆ ధనవంతుడ్ని, వారి కుటుంబాన్ని భట్రాజు పొగడ్తలతో ముంచెత్తుతుంటారు. తద్వారా ఆయా కుటుంబాల్ని తమ బుట్టలో వేసుకుంటూ వీరు నరకానికి పోవుటకాయమని పండితుల మాట. వీరు పోవుటయేగాక ఆయా ధనిక కుటుంబాల ఆత్మీయ నేత్రాల్ని తమ మాటలగారడీతో మూసి వారిని కూడా నరకానికి చేరువగా తీసుకెళ్తుంటారు. అటువంటి స్థితిలో నేడు ఎన్నో ధనిక క్రైస్తవకుటుంబాలు కనబడ్తాయని దేవుని సేవాభారం కలిగిన వారెందరో చెప్తుంటారు. ఆయా ధనిక కుటుంబాలు వీరి చెరనుండి బయటపడి సత్యము తెలుసుకొని నిజసేవకు సహకరించి ఆశీర్వాదాలు పొందు లాగున వారి కొరకు ప్రార్థస్తుంటామని కూడా చెప్తుంటారు. అంతకు మించి ఏం చేయగలం అని నిట్టూర్పులు విడుస్తుంటారు. దేవునిలో ఎదగాలన్న ఆసక్తిగల వారెవరైనా తమ ధనం నిజంగా సేవచేసేవారికే ఇస్తున్నామా లేదాయని ఒక సారి ఆలోచించుకోవాలి. అలా అందరూ ఆలోచించుట మొదలుపెడితే ఏపనీ చేయకుండా ఎదుటివారిని పొగడుతూ భట్రాజుల్లా మారి బ్రతికేస్తున్న దొంగసేవకుల భరతం పట్టినట్లేనని గ్రహించాలి. నేడు సేవ కొంచెం వెనుకబడుతుందంటే ఇటువంటి మోసగాళ్ళవల్లేనని తెలుస్తోంది. వీరి మోసం బయటపడి ధనవంతులు వీరిని తగిలేస్తే వీరు వెంటనే ముందుగా రిజర్వ్ లో ఉంచుకొన్న మరియొకరి పంచన చేరిపోతుంటారే గాని యేసునందు విశ్వాసముంచారు. వారూ తరిమేస్తే ఇంకొకరు అలా చెప్పుకొంటుపోతే ఈ లిస్టుకు అంతే ఉండదు. కొందరు అమాయక క్రైస్తవధనవంతులైతే ఈ మోసగాళ్ళైన కాపర్ల మాటలు నమ్మి అన్నివిధాలా తమ ధనాన్ని పోగొట్టుకొని చివరకు ధనహీనులైన ఉదంతాలు ఎన్నో. ఆంధ్రా అంతటా పరికించి చూస్తే ఈ విషయం ఇట్టే తెల్సిపోతుందెవరికైనా. విశాఖలో కూడా ఇటువంటి ఉదంతం జరిగిందని చెప్పుకుంటున్నారు. ధనవంతుడైన సహోదరుడొకరు అటువంటి మోసగాళ్ళైన కాపర్ల మాయలోపడి అనేక విధాల ధనం పోగొట్టుకొన్నట్లు తెలుస్తోంది. తన బ్రతుకుకాలం చివరి దశలో సహాయానికై ఆయన వేరొకరి దగ్గరకు వెళ్ళిన పరిస్థితి వచ్చిందని చెప్పుకుంటుంటారు. ఆయన విషయమై అలా జరిగి ఉండుట ఎంతో బాధాకరమని ఎందరో కాపర్లు విశాఖలో సాక్ష్యమిస్తుంటారు. ప్రియులైన క్రైస్తవ ధన వంతులారా! దేవుడు మిమ్మును లోకంలో ఆశీర్వదించింది నిజ సేవకుల్ని గుర్తించి సహకరించాలనికదా! ఒకసారి ఆలోచించండి. మీ దగ్గర కొచ్చే సేవకులు దేవునిలో ఏమాత్రం ఎదిగారు. వారికి వారి కుటుంబాలలో వారికి వాక్యపు జ్ఞానం ఎంతుంది? అని చూసుకొని సహకరించండి. మీ యొద్దకొచ్చే కాపర్లైనా, మరే విధమైన పరిచర్య జరిగించువారైనా దేవునియందు తగిన ఫలాలు ఫలించారా లేదాయని చూడాల్సిన బాధ్యత మీదేనని తెల్సుకోవాలి. మీరు సమర్థత గలవారేనని నమ్మి మీకు ధనైశ్వర్యములనిచ్చిన దేవుని ఉద్దేశాలను నెరవేర్చండి తద్వారా ఘనపర్చండి. మీ సమర్థతను దేవుని యెదుట కనబర్చుకోండి. దేవుడు మీ యందుంచిన నమ్మకాన్ని లోకానికి ఘనంగా చూపెట్టు మీరుండాలి. అదే మీ యందు దేవుని చిత్తమని దేవునికి స్తోత్రములు చెల్లించండి. ఎందరో నిజసేవకులు కష్టాలకడలిలో ఉంటూ ఘనంగా దేవుని పరిచర్యలు చేస్తున్నారు. వారిని గుర్తించి సహకరించుటే దేవుని చిత్తం. అట్టివారి మనోభావాలే మీకీ వ్యాసంగా వచ్చింది. సేవలో ఇట్టి సూక్ష్మమైన సంగతులను జాగ్రత్తగా గమనించాలి. ఈ విషయమై మరొకసారి మీకు తెలియజేస్తూ... మీరు ఎవరికి సహకరిస్తున్నారో చూసుకోమంటూ మిమ్మల్ని ప్రేమపూర్వకంగా కోరుతున్నాం. ఇది ఆంధ్రాలోనే కాదు గాని క్రైస్తవులున్న ప్రతి ప్రాంతపు వారి కోరికని గుర్తుచేస్తున్నాం. ఇటువంటి వెన్నో విషయాలను ప్రభువు మాకిచ్చిన భారాన్ని బట్టి బయల్పరుస్తున్నాం. మా కొరకును మీమీ కుటుంబ ప్రార్థనలలో గుర్తుచేసుకుంటారు కదూ...అందుకు దేవునికి స్తోత్రము.

## సహోదరికి అనారోగ్యం! ప్రార్థించి సహకరించరూ!!



***పెదగంట్యాడ, గాజువాక :*** సిస్టర్ బాణాల చంద్రావతి క్రీస్తు సువార్తలో ప్రభువు ఆమెకు అప్పగించిన మేరలో వాడబడతున్నారు. ఈ మధ్య కాలంలో శారీరక అనారోగ్యంచే బాధపడుతున్నారు. ఆమె మరలా బలపడి సువార్తా పరిచర్యలో బలంగా వాడబడేట్లు అందరూ ప్రార్థించాలని, వీలున్నంత మట్టుకు సహకరించాలని ఆమెను ఆయా ప్రాంతాల్లో అభిమానించే వారందరూ కోరుతున్నారు. ఆమెకు ఊపిరితిత్తుల కేన్సర్. అందుకు తగిన సొమ్ము చేతిలో లేదాయె. ఆమెకు అవుసరమైన వైద్య సదుపాయాలు అందించగల దాతల కోసం వేచి ఉన్నారు. అంతటి అనారోగ్యంలోను సేవా పరిచర్య జరిగిస్తున్న ఆమె సంకల్పాన్ని చూచిన వారెవరైనా ప్రశంశించకుండా ఉండలేరు. ప్రభువు తగు సహాయం ఆమెకు దయచేయాలని కోరుతున్నాం.సహాయంచేయ ఉద్దేశం ఉన్నవారెవరైనా ఈ అడ్రసుకు తమ సహాయం పంపవలెనని అభ్యర్థన. డోర్ నెం : 14-16-19/1, నేతాజీ కోలనీ, పెదగంట్యాడ మండలం, విశాఖ-44, సెల్ : 99663 60264.

*ఈమె విషయంలో చొరవచూపి "క్రైస్తవనాడు" దృష్టికి తీసుకొచ్చి ప్రకటింపజేసిన స్థానిక "క్రీస్తు సమాజం" (ఇన్స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ థియోలజీ సొసైటీ) కాపరి బ్రదర్ కె.యు.యం. ఆచారి ఎంతైనా అభినందనీయులే!*

**దాతలెవరైనా సిస్టర్ చంద్రావతి విషయమై సహకరించుటకు, మరిన్ని వివరాలకై బ్రదర్ కె.యు.యం.ఆచారిని (9247584184) సంప్రదించగలరు.**


## క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ, లతా హాస్పిటల్ ప్రక్కసందులో, పాత గాజువాక-26.

**మా వద్ద :** అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019
సెల్ : 9705340622


# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

- ప్రాథమిక ఘటంలో ధన ఎలక్ట్రాన్ అని రాగికడ్డీని అంటారు.
- ప్రాథమిక ఘటం రసాయనిక శక్తిని విధ్యుచ్ఛక్తిగా మారుస్తుంది.
- చేపమాంసంలో ఎ,డి విటమిన్లు ఉంటాయి.
- మంచి నీటి చేపలనగా "సరస్సులు,నదులు, చేరువులలో లభించే చేపలు".
- 'ఆపరేషన్ ఫ్లడ్' కి మరోపేరు "వైట్ రివల్యూషన్".
- నీటి అణువులో హైడ్రోజన్,ఆక్సిజన్,అయనాలలో ధనావేశం కలది "హైడ్రోజన్".

## రాజ్యాంగం

- ఆర్థిక సంఘం తన నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.
- ఇండియాలో అమల్లోనున్న కార్యనిర్వాహణా విధానం బ్రిటన్ మంత్రి మండలి విధానాన్ని పోలి ఉంది.
- న్యాయసమీక్ష విధానాన్ని అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించారు.
- మన రాష్ట్రంలో మండలవ్యవస్థను 1986 లో అమలు పరచారు.
- ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా 6 నెలలు బాధ్యతలు నిర్వహిస్తారు.

## చరిత్ర

- హాల్దిఘాట్ యుద్ధంలో ఓడిపోయిన మేవార్ పాలకుడు రాణాప్రతాప్
- అక్బరును ఎదిరించిన ఏకైక రాజుపుత్రరాజు రాణాప్రతాప్ మేవార్‌రాజు
- క్రీ.శ. 1775లో అక్బరు ఫతేపూర్ సిక్రీనందు నిర్మించిన ప్రార్థనా మందిరం ఇబందత్‌ఖానా
- అక్బర్ మతవిధానంపై ముబారక్, అబుల్‌ఫజిల్, ఫైజి ప్రభావం కలదు
- క్రీ. శ. 1611లో జహాంగీర్ నూర్జహాన్‌ను (అసలు పేరు మొహరున్నీసా) ను వివాహం చేసుకున్నాడు

## జి.కె.

- థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్
- గౌతమి బుద్దుని తండ్రిపేరు శుద్ధోధనుడు
- కౌటిల్యుడు రచించిన అర్థశాస్త్రం సంస్కృత బాషలో ఉంది.
- రామన్ మెగాసెస్ అవార్డు పొందిన మొదటి భారతీయుడు వినోభాభావే
- పిగ్మీ ప్రణాళికలు అని వార్షిక ప్రణాళికలను అంటారు.
- శివాజీ క్రీ.శ. 1680 సంవత్సరంలో మరణించాడు.
- రష్యా అంతరక్షంలోనికి పంపిన తొలి ఉపగ్రహం స్పుత్నిక్

## పాస్టర్ ముసుగులో మోసగాడు



ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది.
(పూర్తి వివరాలు 1-15 మే క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)


**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

S.VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065


వాడు కన్నుగీటుచు కాళ్లతో సైగ చేయును

క్రీస్తునందు ప్రియసహోదరులు వై.కనకరాజుగారు దేవుని కృపనుబట్టి రెండుసంవత్సరాలుగా నడిపిస్తున్న క్రైస్తవనాడు పక్షపత్రిక మూడవ సంవత్సరములోకి ప్రవేశించినందుకు మా ప్రత్యేక శుభాకాంక్షలు. ఆధ్యాత్మికతకు మారుపేరుగా నిలిచిన క్రైస్తవనాడును దేవుడు దీవించి ఇంకా విస్తరించి తద్వారా అనేక విషయాలను క్రైస్తవలోకానికి తెలియజేయాలని కోరుకుంటూ.....

శుభాకాంక్షలు



బ్రదర్ స్టీఫెన్ సుందర్

క్రీస్తుసంఘం, మెరుగుమోలు, సువార్తికులు

మూత్యాలరెడ్డి నగర్, గుంటూరు.

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు ☞ చందాలు పంపి పొందొచ్చు**

# అమూల్యమైన 5 మాటలు -3

**మాదం బాస్కర్**

*(గతసంచిక తరువాయి....)*

ప్రభువు బిడ్డలమైన మనకు పురుషుడు వ్యభిచారమనే పాపముతో వ్యర్థమై పోకుడదనే ఒక గొప్ప ఉద్దేశ్యముతో, జారత్మం కలిగి దిగజారిపోకూడదనే పరిశుద్ధమైన సంకల్పముతో సాటియైన సహాయముగా స్త్రీని భార్యగా ఇచ్చాడు. ప్రతి పురుషునికి పొంత భార్యను ఆది నుండి నేటివరకు గొప్ప దానముగా ఇస్తున్నాడు. ఇంత శ్రేష్ఠమైన ప్రణాళికను మానవ జాతి పట్ల కలిగియున్నప్పటికి పురుషుడు దేవుని న్యాయమైన నిబంధనను మీరి అక్రమ సంబంధాలతో రొగం, బలహీనత, మరణం తెచ్చుకున్నాడు. అనేకులు ఈనాడు భార్యలకు నమ్మకంగా తీరు సాటియైన సహాయముగా దేవుడిచ్చిన స్త్రీలకు అనేక విధాలుగా అన్యాయం చేస్తూ శాపాన్ని అనుభవిస్తున్నారు. ఎంతో ఘోరమో వీరి నేరం? దీని ద్వారానే వీరికి మరణం పాపం వలన వచ్చు జీతం మరణం. ఓ పురుషుడా జాగ్రత్తపడు. మనసు మార్చుకో నీ భార్యను ప్రేమిం చు. నీ లోగిట నీ భార్య ఫలించు ద్రాక్షవల్లి అని గుర్తించు.

3. విశ్వాసము : నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధ పరచబడుచున్నది గదా? దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును, మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును. 1పేతురు 1:7.

విశ్వాసము ప్రధానం, విశ్వలక్ష్యం మోక్షం. భక్తుల కుండేది విశ్వాసం. విశ్వాసమే ఆత్మీయ జీవితంలో ప్రధానమైన కోలమానం. గనుక విశ్వమంతా దేవునియందు విశ్వాసముంచి మోఓం పొందాలన్నదే యనుషుల పట్ల దైవ చిత్తం. అందుకే విశ్వాసము అమూల్యమైనది అంటున్నాడు. పేతురు భక్తుడు క్రీస్తునందు విశ్వాసం ఎంతో గొప్పది. శ్రేష్ఠమైనది.

విశ్వాసం విశ్వాసికి బలము నిస్తుంది.

విశ్వాసం విశ్వాసికి నిరీక్షణ కలుగజేస్తుంది.

విశ్వాసం పరీక్షకు నిలిచినదై విజయాన్నిస్తుంది.

విశ్వాసం సమాధానమును, శాంతిని కలుగజేస్తుంది.

విశ్వాసం స్వస్థతను కలుగజేస్తుంది. క్షమాపణను కలుగజేస్తుంది.

విశ్వాసం దేవునితో సహవాసం కలిగిస్తుంది.

విశ్వాసం ఆత్మ రక్షణను అనుగ్రహిస్తుంది.

4. వాగ్దానములు : ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. 2 పేతు 1:4

దేవుడు వాగ్దానపూర్ణుడు. ఆయన మాట తప్పని వాడు

లోకములో ఎవరు ఎన్ని వాగ్దానాలు చేసినా వాటిన్నిటిని నెరవేర్చతారు. ముఖ్యంగా అధికారులు, నాయకులు కొందరికి ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేస్తుంటారు. అయితే ఆచరణలో విఫలమవుతుంటారు కాని దేవుడు తన వాగ్దానములను మనపట్ల నెరవేర్చే వాడుగా వున్నాడు. ఆయన తన యందు భయభక్తులు గలవారికి చేసిన వాగ్దానాలు. ఇచ్చిన మాట నిలుపుకుంటాడు. అబ్రాహాము. ఇస్సాకు, యాకోబులకు వాగ్దానాలిచ్చి నెరవేర్చాడు. మోషేకు, ఇశ్రాయేలు ప్రజలకు వాగ్దానమిచ్చి నెరవేర్చాడు. యేసు ప్రభువు తన శిష్యులకు ఇదిగో సదాకాలం మీతో కూడా ఉందును అని చెప్పి దాన్ని నెరవేర్చాడు. అందుకే వాగ్దానమిచ్చి నెరవేర్చాడు. అందుకే వాగ్దానములు అమూల్యమైనవి. అవి మనకెంతో ఆశీర్వాదకరమైనవి. ఇంతకు ఈ వాగ్దానములు ఎందుకో తెలుసా? "లోకమందున్న భ్రష్టత్వమును తప్పించుకొని దేవ స్వభావమునందు పాలి వారముగుట కొరకు"

2పేతురు 1:4

5.క్రీస్తురక్తము :

అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళం మునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా. పేతురు 1:19

సృష్టికి సృష్టిలో నున్న మానవాళికి క్రీస్తు రకానికి మధ్య ఎంతో సంబంధము గలదు చరిత్రత్మాకంగా, ఆధ్యాత్మికం గా, శారీరకంగా నేరుగా సంబంధ బాంధవ్యం కలిగి యుండుట విశేషం. ఎందుకంటే రక్తముచిందంపకుండా పాపక్షమాపణ కలుగును అని బైబిలే గాకుండా వేదాలు కూడా ఘోషిస్తున్నా యి. అయితే అది ఎలాంటి రక్తమై యుండాలి? నిర్దోషమైనది. నిష్కళంకమైనదిగా అంటే పరిశుద్ధమైనదిగా ఉండాలి. అది ఎవరిలోను (భూలోకంలో) లేదు. అందుకే పరమునుండి ఆ పరిశుద్ధుడు భూమికేతెంచి తన ప్రశస్తమైన సిలువ రక్తము చేత మన పాపములను క్షమించి విమోచనను కలుగజేసియున్నాడు. 1యోహాను 1:7 లో యేసురక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులునుగా చేయునులఅవిని వ్రాయబడింది. కాబట్టి క్రీస్తు రక్తము అమూల్యమైనది, ఏ మానవుడు వెలకట్టలేనిది.

# డియర్ ఎడిటర్...

**★ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము**

### పాస్టర్ ఎన్. నవీన్ కుమార్, మధుసూదననగర్, విశాఖ:

ప్రభువునందు ప్రియక్రైస్తవనాడు ఎడిటర్ కనకరాజు గార్కి వందనములు తెలియజేస్తూ వ్రాయునది. అన్నా, మీ పత్రిక వివరాలు చాలా బాగున్నవి. మా సంఘానికి మీ పత్రికను పరిచయం చేసాను. దయతో మాకు ఎడిషన్ పంపగలరు. మీకొరకు ప్రార్థిస్తున్నాము. మీరు మమ్మల్ని మరవక పత్రిక పంపగలరని ఆశిస్తున్నాను.

జవాబు: పాస్టర్ ఎన్. నవీన్ కుమార్‌కు, అన్నా అని వ్రాసి నన్నెంతో ఆనందింజేసావు. క్రీస్తులో మనమందరం సహోదరులమే. పత్రికలో వివరాలు మీకు నచ్చినందుకు వందనాలు. మీ సంఘం ప్రభువులో మరింత బలపడాలని కాంక్షిస్తున్నాను. లేఖనాలను చదివి గ్రహిస్తూ ఆచరిస్తే మన ఎదుగుదలకు లోటుండదు. కాబట్టి క్రైస్తవనాడులో వ్రాయబడుతున్న ప్రతీ ఆర్టికల్ సంపూర్ణంగా చదవాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మీకు క్రైస్తవనాడు పేపర్లు పంపుతూనే ఉన్నాం. అవి అందాయో లేదో కూడా మాకు తెలియట్లేదు. మరల మీరు మాకు ఉత్తరాలు వ్రాయట్లేదు. ఇలా మీరే కాదుగాని చాలామంది చేస్తున్నారు. అది సరియైన పద్ధతి కాదని గుర్తెరిగి మీకు క్రైస్తవనాడు అందిన తర్వాతైనా తెలపండి. లేదా మీరు మాకు ఉత్తరం వ్రాసిన తర్వాత ఒక నెలగడిచినా మీకు పేపరు అందకపోతే మరొక ఉత్తరం శ్రమ అనుకోకుండా వ్రాయండి. ఈ విషయం క్రైస్తవనాడుకు ఉత్తరాలు వ్రాస్తున్నవారందరూ గమనించాలి. ఈ మెయిల్ చేయండి. లేదా కనీసం ఫోనైనా చేయండి. అందువల్ల మనసంతోషం పరిపూర్ణమవుతుందని మేం భావిస్తాం. పాఠకులు వ్రాసిన ప్రతి ఉత్తరం ఎప్పటికప్పుడే చదివి ఆనందిస్తుంటాను.

• • • • • • • • • • • • • • • • • • • •

### వి. సూర్యప్రకాష్, నెల్లూరు :

క్రైస్తవనాడు ఎడిటర్ గార్కి క్రీస్తు నామంలో వందనములు. మీ క్రైస్తవనాడు పత్రిక ప్రకటనను నేషనల్ క్రిస్టియన్ బిజినెస్ డైరెక్టరీలో చూసాను. క్రైస్తవనాడుకు చందా దారునిగా చేరాలనుకుంటున్నాను. సంవత్సర చందా వివరాలు అందులో తెలియజేసారు. దయ ఉంచి క్రైస్తవనాడు పత్రిక సేంపిల్ కాపీ ఒకదానిని పంపండి. చందా ఏ రూపాన పంపాలో తెలపండి.

జవాబు : బ్రదర్ వి. సూర్యప్రకాష్ గార్కి, మీ ఉత్తరం అందినప్పటి నుండి మీ అడ్రసుకు క్రైస్తవనాడు పేపర్లు పంపుతున్నాం. క్రిస్టియన్ డైరెక్టరీలో చూసి మాకు ఉత్తరం వ్రాసినందుకు, చందా దారులై పోత్సాహించాలనుకుంటున్నందుకు మీకు మా కృతజ్ఞతలు. చందాలు మీరు ఎం.ఓ., డి.డి., చెక్కు, ఎలా పంపినా పర్వాలేదు. లేదా "CHRISTAVANAADU" పేరున ICICI Bank అకౌంట్ నెంబరు 631605008664 కు ఆన్‌లైన్ ద్వారా మీ ఊర్లోనే జమచేయవచ్చు. మీరు మీ ఫోన్ నెంబరైనా మాకు తెలియజేయలేదు. పత్రికలు మీకందినవో లేదో కూడా మాకు తెలియట్లేదు. ఇది చదివిన తర్వాతైనా మీ ఫోన్ నెంబరు తెలియజేయగలరు. సంప్రదించుటవలన మన సంతోషం పరిపూర్ణ మౌతుందని నా నమ్మిక. పాఠకులెవరైనా మాకు ఉత్తరాలు వ్రాసేటప్పుడు ఫోన్ నెంబరు ఉంటే అదే ఉత్తరంలో తెలియజేయాలని విన్నవిస్తున్నాం. మీ ఉత్తరాలు మాకెంతో ఆదరణ కలుగజేస్తాయి. పాఠకులు వ్రాసిన ప్రతి ఉత్తరం చదువునప్పుడు నేనెంతో ఆత్మీయానందానికి లోనవుతుంటాను.

• • • • • • • • • • • • • • • • • • • •

### బ్రదర్ యోసేపు, క్రీస్తుసంఘం, గల్లవానిపాలెం :

యవ్వనస్థుల, కూటమిని గూర్చి తెలియజేసారు.

జవాబు : బ్రదర్ యోసేపు గార్కి, మీరు మీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన యవ్వనస్థుల కూటమికి మేము హాజరు కాలేకపోయినందుకు ఒకింత బాధనిపించింది. మీరు మమ్మల్ని గుర్తుంచుకొని తెలియజేసినందుకు కృతజ్ఞతలు. మీ సంఘ కార్యక్రమాలు మాకు తప్పని సరిగా తెలియజేస్తుండండి. వీలును బట్టి వచ్చి పాల్గొంటాను. లేదా జరిగిన వివరాలు మాకు ఫోటోలతో సహా పంపితే తప్పక వీలును బట్టి ప్రచురించగలం. మీరు మీ కార్యక్రమాలను మాకు తెలిపినందుకు మరోమారు మీకు మా కృతజ్ఞతలు.

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

**★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.**

ప్రశ్న : ఒక ఫెలోషిప్‌లో ఉంటే దాని అధిపతి వేరొకరితో కలవొద్దని ఆంక్షలు విధిస్తుంటారు? ఇది వారికి భావ్యమా?

**జవాబు :** అలా కాపర్లను అదుపులో పెట్టువారు లేఖనానికి వ్యతిరేకులు. దైవాజ్ఞను ధిక్కరించే ద్రోహులనుగా వారిని భావించాలన్నది లేఖన పండితుల మాట. "సహోదరులం" అని క్రైస్తవులందరిని గూర్చి బైబిల్లో వ్రాయబడింది. క్రీస్తులో సహోదరులమైన మనలో ఒకరు ఇంకొకరితో కలువకూడదని చెప్పేవారికి లేఖనాలు అర్థమయ్యాయంటారా? లేక అర్థమై ధిక్కరిస్తున్నారా? ఆలోచించండి! ఫెలోషిప్ అధిపతులైన వారి దగ్గరుంటూ దేవునిలో ఎవరు ఎదగగలరు? అటువంటి వారిదగ్గరున్న వారందరూ వారిచ్చిన లోక సంబంధమైన వాటియందే గురి ఉంచేవారని మనం భావించొచ్చు. వారి గురి ఎంతసేపూ ధన సంపాదనపైనే. ఇక లోకాశలే వారినేలుతాయి. వారిని క్రీస్తు ఏలరు. ఒక విధంగా వారంతా సాతాను సంబంధులే.

ప్రశ్న : క్రైస్తవ సంబంధ భూములను కొందరు అమ్ముకుంటూ కోటీశ్వరులై పోయారని తెలుస్తోంది! సంపూర్ణ వివరణలు మీ క్రైస్తవనాడులో వస్తే బాగుంటుందని ఆశిస్తున్నాం. మా ఆశను తీరుస్తారా?

**జవాబు :** దేవునిపై గల ఆసక్తితో తమకున్న ధనాన్ని, స్థలాల్ని కానుకగా సేవకు ఇస్తున్న వారెందరోగలరు. ఇది ఈనాటిదికాదు. క్రీస్తు పరిచర్య మొదలైన మొదలైన మొదటి శతాబ్దంలోనే దానికి అంకురార్పణ జరిగినట్టు మనం బైబిల్లో చూస్తాం. ఆలాగుననే ఆంధ్రప్రదేశ్‌లోను మరనేక ప్రాంతాల్లోను అదే విధంగా స్థలాల్ని పరిచర్య కొరకు ఇచ్చిన వారనేకులు. అవి భవిష్యత్తులో పరిచర్యకు ఉపయోగపడతాయని వారెంతో ప్రేమతో ఇస్తే దాన్ని లోపాయికారిగా అమ్మకున్నవారెందరో?! ఈ విషయంలో ఇప్పటికే అనేక వివాదాలు కోర్టుల్లో ఉన్నాయి. అటువంటి భూములు కాకినాడలోను, విశాఖలోను, మరికొన్ని జిల్లాల్లోనుగలవు. వాటిని కొందరు ప్రబుద్ధులు దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న చందాన అమ్మకున్నారు?! తమ బ్రతుకుల్లో అప్పటి వరకు చూడని అనేక వైభోగాలు అనుభవించారు?! అనుభవిస్తున్నారు?! ఇటువంటి వాటిపై సవివరణలు (భారతరాజ్యాంగానికి లోబడి) మన క్రైస్తవనాడులో ఇవ్వాలనే ఆసక్తి కలిగియున్నాం. క్రైస్తవనాడు దేవుని నామాన్ని ఘనపరచుటకై ఎల్లప్పుడు సిద్ధమేనని అందుకోసం అహర్నిశలు కృషిచేస్తుందని మీరిచ్చే కితాబే నన్ను ఆనందింపజేస్తుంది.

ప్రశ్న : ఆంధ్రాలో కొందరు కోటీశ్వరులైన క్రైస్తవులు గలరు. వారెంతసేపు తమను దేవుడు ఆశీర్వదించాడని చెప్తుంటారు. ఎవరికీ సహకరించరు! ఒకప్పుడు ఏమీ లేని వారమేనని ఇప్పుడిలా ఉండుట దేవుడు మాకిచ్చిన ఆశీర్వాదమనియు చెప్తుంటారు. దేవుడెందుకు వారిని ధనవంతులుగా చేసుంటాడు? ఈవిషయంలో బైబిలెమంటోంది?

**జవాబు :** క్రీస్తు సేవ ద్వారా క్రైస్తవులనిపించుకుంటున్న కోటీశ్వరులెందరో ఉండొచ్చు. వారు కేవలం క్రైస్తవులనిపించుకుంటున్న వారే గాని క్రైస్తవుల లెక్కలోకి రారని లేఖనాల వెలుగులో వారిని పరీక్షిస్తే తెలుస్తుందంటారు లేఖనాల్లో అనుభవం గలవారు. ఒకప్పుడు లోకంలో ఏమీ లేని, ఎవరూలేని దిక్కుమాలిన వాళ్లమని చెప్పుకుంటున్న వారి సాక్ష్యాలు ఎన్నదగినవే. క్రీస్తును ఘనపర్చునవే. సంఘంలో గల అమాయక విశ్వాసులకు ఊరట కల్గించునవే. అదే సాక్ష్యం సంఘానికి వెలుపట బహిరంగంగా చెప్పుకొను వారెందరు? ఆలోచించాలి. బహిరంగంగా సాక్ష్యాలు చెప్పుకోవాలంటే "ఆ ధనం" ఎలా వచ్చిందో చెప్పాలి. ఆధారాలు కనబర్చాలి. ప్రభుత్వానికి సక్రమంగా పన్నులు కట్టాలి. అంతటి యధార్థత తమ బ్రతుకులో కనబర్చు వారికి "ధనం" గొప్పగా కనబడదు. దాన్నిచ్చిన దేవుడే వారికి గొప్పవానిగా కనబడ్తారు. ఆ దేవుడు తమకు ధనాన్ని ఎందుకిచ్చారో గ్రహించగలరు. దేవోద్దేశాలను నెరవేర్చుటకై ఆ ధనాన్ని వాడతారు. అంతేగాని తమ తదనంతరం తమ కుమారులు, కుమార్తెలు మరియు వారి పిల్లలు ఏమైపోతారోనని వారికై అనేక విధాల ధనాన్ని భద్రం చేయరు. ఈ లోకంలో ఉన్నత చదువులు, ఉద్యోగాలు తమ వారు పొందుతుంటే ఆమాత్రానికే ఆనందించక అవి క్రీస్తుసువార్తకు, పరిచర్యకు ఉపయోగపడితే సంతోషిస్తారు. అటువంటి సేవాపరిచర్యను "నిరంతరం" జరుపుతూ లోకానికి చూపుతారు. అటువంటి కుటుంబీకుల సాక్ష్యాలవల్ల మాత్రమే దేవునికి మహిమ. అటువంటి కుటుంబీకులు మాత్రమే క్రైస్తవులు. మీరనుకుంటున్న క్రైస్తవ ధనవంతులు అటువంటి సేవాపరిచ్యలు చేస్తున్నారా లేక ధనం చేరిన తర్వాత తను, తన వారని వారికొరకే ధన్నాన్ని కూర్చుకుంటున్నారో మీరే ఆలోచించండి. ఆస్తులు కూర్చుకుంటూ "పోతున్న వారు" దేవుని దృష్టిలో అవివేకులే! ధనాన్ని దేవుడిచ్చిన "దానం" అని గుర్తించాలి. దేవుడిచ్చిన దానాన్ని ఆయనను లోకానికి ప్రచురపరచుటకై వాడాలి. లేకపోతే ఎంత ధనమున్నా తమ వెలుగును లోకానికి ప్రకాశింపనివారై, ఆరిపోయిన దీపం వంటివారిగా మిగుల్తారు. ఇప్పుడు చెప్పండి క్రైస్తవులు వెలుగై ప్రకాశించాలా వద్దా? ఆలాగైతే ఎవరికి వారే మన వెలుగు ప్రకాశిస్తుందా లేదాయని చూసుకోవాలి. ఇది దేవునిలో మనకు గుర్తింపుతెస్తుంది. అంతే గాని బీదవానిగా ఉన్నాం, యేసుని నమ్మాం, ధనవంతులై భోగ భాగ్యాలనుభవించాం, పిల్లలను ఆస్తికర్తలుగా చేసాం, మన పని అయిపోయింది అనుకున్నవారు సేవలో పడిపోయిన కోవలోకి వచ్చే వారే. ఎందుకంటే ఆలాగున జీవించు క్రైస్తవేతరులెందరో గలరని ఎరగండి. క్రీస్తువారికి, క్రీస్తునెరుగనివారికి మధ్యగల వ్యత్యాసాన్ని ఎరిగి భర్తీ చేయండి. అపుడే దేవునికి మహిమ. ధనాన్ని ప్రేమిస్తూ కూర్చుకొంటూ, లెక్కలు వేసుకొంటూ అధికసమయం వినియోగించువారందరు దేవుని దృష్టిలో విగ్రహారాధికులే. ధనాపేక్ష కూడదన్నారు దేవుడు. ధనాన్ని ఆపేక్షించువారందరు దేవునికి దూరస్థులే. అట్టివారు దేవునికి దాసులుకాక దనానికి దాసులేనని గ్రహించుకుందాం.

# మినిస్ట్రీలు

చేయవలసినదేమిటి?

చేస్తున్నదేమిటి?

# పరలోకప్పు పేరడీ కథలు

ఎడిటర్

**ఇందులోని పాత్రలు, సన్నివేశాలు కేవలం కల్పితాలు. ఎవరిని ఉద్దేశించినవి కావు. వ్రాయబడుచున్న కథనాలను బట్టి బైబిలును మరింత అవగాహన చేసుకోవాలన్నదే మాఉద్దేశ్యమైయున్నది.**

## బైబిలు ప్రామాణికంగా ఓ వివరణ......

**అది పరలోకం.** భూమిపై యాత్రికులుగా జీవిస్తున్న సమస్త మానవాళికై తండ్రియైన దేవునిచే కలుగజేయబడింది. ఇది లేఖన సాక్ష్యం. దేవుడు మనకోసం కలుగజేసిన పరలోకంలో స్థానం సంపాదించుకోవాలన్నది యేసుక్రీస్తు బోధనల సారాంశం. అది మరచి యేసుక్రీస్తును గూర్చి, తండ్రియైన దేవుని గూర్చి బోధిస్తున్న వారెందరో ఈ లోకంలో స్థలాలు సంపాదించుకొనుటకు పడుతున్న ప్రయాస లేఖనాలనెరిగిన వారికి ఆశ్చర్యం కలిగించకమానదు. బైబిలు చదువుతూ గ్రహించుకొనువారు ఈ లోకంలో తనను మహిమపర్చాలని దేవుని ఉద్దేశ్యం. తనను గూర్చి తన్నెరుగని వారికి తెలియపర్చాలని మన యెడల దేవుని చిత్తం. అట్టి పనిని క్రైస్తవులకు అప్పగించినట్లు లేఖనాలు తెలుపుతున్నాయి. సర్వలోకులను తనకు "శిష్యులనుగా" చేయమని యేసు కోరారు. లోకులనుగూర్చి చింత లేశమాత్రనమైనా లేకుండా కొందరు స్థలాలను అక్రమంగా సంపాదించుకొనుటకును, అమ్ముకొనుటకును చూస్తున్నారని అనేకసార్లు మనం వార్తల్లో చూస్తున్నాం, చదువుతున్నాం. మరి కొందరు చెప్పుకుంటుండగా వింటున్నాం.లోకులు భూములు సంపాదించుకొనుటకు ప్రయాసలు పడ్తున్నారంటే సరిపెట్టుకోవచ్చు, అది వారిష్టం. కానీ "భూమి యెహోవాది" అని ఖండితంగా వ్రాయబడియున్న బైబిలును నిత్యం చదువుతున్నాం. క్రైస్తవులు తమది కాని స్థలాల్ని సంపాదిస్తూ అమ్మట, అక్రమంగా ప్రవర్తించుట ఎంతవరకూ న్యాయం? అని ప్రశ్నించు వారెందరో కలరు. వారికి నిజాయితీగా జవాబు చెప్పలేని స్థితిలో ఈ భూములకై వెంపర్లాటలో పాల్గొను వారందరూ కలరని మరికొందరి అభియోగం. దైవ గ్రంథంలో (బైబిల్లో) మనందర్ని గూర్చి యాత్రికులని వ్రాయబడింది. భూమిపై మనం పరదేశులం అని వ్రాయబడింది. యాత్రికులంటే మనకు తెలియందేం కాదు. ఏదైనా ఒక ప్రాంతానికి వెళ్లి దర్శించుకొని యాత్రముంగించుకొని మరలా మన గమ్యస్థానాకి (మన ఊరికి) చేరుకుంటాం. ఆలాగుననే పరదేశులం అని ఉందంటే మనది ఈ దేశం (ఈలోకం) కాదని బైబిలు లేఖనార్థం. మరి మన దేశం ఏది?

**★ అయితే వారు మరి శ్రేష్టమైన దేశమును, అనగా పరలోక సంబంధమైన దేశమును కోరుచున్నారు.**

అబ్రహాము ఇస్సాకు యాకోబులనువారు భౌతికంగా దైవాశీర్వాదాలతో వర్ధిల్లినట్లు బైబిల్లో చూడగలం. అట్టివారే భూమిపై గుడారాలలో నివసిస్తూ ఈ లోకం వారిది కానట్లు పునాదులు గల పరలోక పట్టణం కొరకు ఎదురు చూచినట్లును చదువగలం. ఎందుకనగా పరలోకపట్టణానికి దేవుడే శిల్పి, నిర్మాణికులై యున్నారని తెలుసుకొన్న వారెంతో ధన్యులు. కనుకనే అబ్రహాము ఇస్సాకు యాకోబుల చరిత్ర మనం మాట్లడకుండా బైబిలును బోధించలేం. వారేకాదుగాని దేవుని చిత్తప్రకారం బ్రతికిన వారందరిని గూర్చి దేవుడు తన గ్రంథంలో వ్రాయించి వారిని గూర్చి సమస్త మానవాళికి సాక్ష్యం మిచ్చారు. అందును బట్టియైన వారెంత ధన్యులో మనం గ్రహించాలి.


**★ ఆత్మవిషయమై దీనులైన వారు ధన్యులు; పరలోరాజ్యము వారిది.**


అయితే ఇక్కడ మీకొక ప్రశ్న ఉదయించక మానదు. క్రైస్తవులు భూములు కొనుట తప్పా? ఒప్పా? దీనికి దైవగ్రంథమేమంటుందో చూడాలి మరి. క్రైస్తవులకు బైబిలే ప్రామాణికం. వ్యాపారాలు, ఉద్యోగాలు లేక మరేవిధమైన ప్రభుత్వానుకూల పద్ధతుల్లో సంపాదించుకొన్న ధనంతో మనకవుసరమైనప్పుడు స్థలాలు కొనుక్కోవచ్చు. దీనికి ప్రభుత్వపరంగా ఎటువంటి అభ్యంతరం ఉండదు. ప్రభుత్వాన్ని, అధికారుల్ని గౌరవించమన్న లేఖనాన్ని బట్టి మనకది అనుకూలమే. అయితే అక్రమసంపాదనతో అనగా ప్రభుత్వానికి లెక్కలు చూపలేని ధనంతో గాని మరేవిధమైన నిజాయితీ కనబర్చలేని ధనంతో గాని స్థలాల్ని కొనుటను లేఖనం ఖండిస్తుంది. అట్టిది నేడు ఆంధ్రాలో అనేక ప్రాంతాల్లో క్రైస్తవ ఆస్తులుగా పేరుబడిన స్థలాల్ని కొందరు కుమ్మక్కై తామే వాటికి హక్కుదారులమని అమ్ముకుంటూ కోట్లకు పడగ లెత్తుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నో సార్లు వీటిపై అనేక కథనాలు టీవిల్లోను, పేపర్లలోను వచ్చాయి. ఒకనాటి మిషనరీలు క్రీస్తుసేవకొరకు ఊదారంగా వీటిని ఇస్తే వాటిని సేవకొరకు వినియోగించుటకు ఎవరూ ఆసక్తి కనబర్చక, అమ్ముకొనుటయందే అత్యాసక్తి కనబరుస్తున్నారని లోకం కోడైకూస్తోంది. అమ్ముకొనువారిలో ఒక్కొరిది ఒక్కొక్క గ్రూపు. ఎవరికి దొరికింది వారు అమ్ముకుంటున్నట్లు వినికిడి. ఇంతకూ కొనుక్కొన్న వారికి వాటిపై అధికారముంటుందా? వారు ఆయాస్థలాల్లో ఏమైనా నిర్మాణాలు చేస్తున్నారా అంటే అటువంటి అవకాశమే కొన్నవారికి లేనట్లు తెలుస్తోంది. ఇక అక్కడ నుండి గ్రూపుల్లో ఒకరిపై ఒకరు వ్యాజ్యాలు వేస్తూ కోర్టుల చుట్టూ తిరుగుతూ దేవుడు తనసేవకై వారికిచ్చిన విలువైన సమయాన్ని వృథాపరుస్తున్నారని లేఖన పండితుల మాట. క్రైస్తవ జీవితాలు సమయానికెంతో విలువివ్వాలి. మనమే కాదు గాని సమయానికి విలువిచ్చు "వారందరూ" దైవాశీర్వాదాలకు పాత్రులగుదురు. ఈ జీవితం ఎట్టిదో బైబిలు చెప్పుటను బట్టియైనను తెల్సుకోవాల్సిన అవుసరం ఉందో లేదో అట్టివారు గ్రహించుకోవాలంటున్నారు లేఖన పండితులు.

**★ మీ జీవిమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే కారా?**

ఇంత ఖండితంగా బైబిలు చెప్తుంటే లేఖనాలయందు కనీస భయభక్తులు లేనివారే తమ బ్రతుకుల్లో దేవునికివ్వాల్సిన సమయాన్ని దుర్వినియోగపరుస్తారని పండితులు చెబుతారు. క్రైస్తవులమని చెప్పుకొంటూ లోకంలో వ్యర్థంగా సమయాన్ని దుర్వినియోగపర్చువారు క్రైస్తవులెట్లగుదురు? అని ప్రశ్నించు వారికి వారేం జవాబు చెప్తారు? ఆలోచించాలి. స్థలాలను గూర్చి జరుగుతున్న వివాదాలు అనేక సార్లు లోకంలో చర్చలకొస్తుంటే క్రైస్తవులుగా వీరేం సాక్ష్యం నిలబెట్టుకొంటారు. వీరిని క్రైస్తవులుగా ఎవరు గుర్తిస్తారు? వీరి బోధలు ఎవరిని బాగుపరుస్తాయి. క్రైస్తవుల జీవితాలు లోకంలో గొప్పగా కనబడాలి. క్రీస్తుకు సాదృశ్యంగా అన్పించాలి. వివాదాలకు దూరంగా ఉండాలి. "క్రీస్తుకోసం" లేఖనాలయందు వివాదమొస్తే మంచిదే! మర్మాలు బయలుపడతాయి. చదివిన వారికి అవి మేలు చేస్తాయి. స్థలాలకోసం, ఆస్తులకోసం వివాదాలు పడుతుంటే వారి జీవితాల్లో క్రీస్తుకొరకు సాక్ష్యాలు ఇంకేం మిగిలుంటాయి.?!

*(మిగతా వచ్చే సంచికలో...)*



RNI APTEL/2006/17980



# Congratulations For
## "CHRISTAVANAADU"

దేవుని కృపవలన బ్రదర్ వై.కనకరాజు ఎడిటర్‌గానున్న
క్రైస్తవనాడు పత్రిక '2' సంవత్సరములు పూర్తిచేసుకొని
'3' సంవత్సరములోకి అడుగు పెట్టినందుకు నా
హృదయపూర్వక వందనములు తెలియపరుస్తున్నాను.
క్రైస్తవనాడు ఇంకను బైబిలును పూర్తిగా వివరిస్తూ అనేక
లోతైన విషయాలను బయలుపర్చాలని,
ఎందర్నో బలపర్చాలని ఆశిస్తూ.....



God Blesses to Our

**CHRISTAVANAADU**

**JOSEPH ABDUL**

**DIRECTOR**

**GRACE HELP LINE MISSION, VSP.**

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు ☞ చందాలు పంపి పొందొచ్చు

క్రీస్తును బలంగా ప్రకటిస్తూ.... అన్ని విధాలా పాఠకులను బలపరుస్తున్న
మా అభిమాన 'క్రైస్తవనాడు' రెండవ వార్షికోత్సవం జరుపుకొని
మూడో సంవత్సరంలో ప్రవేశించిన శుభసందర్భాన పాఠకులకు
ప్రతికా స్టాఫ్‌కు హార్ధిక శుభాకాంక్షలు. కలకాలం
పత్రిక దిగ్విజయంగా క్రైస్తవలోకంలో విస్తరిస్తూ సాగాలని ఆకాంక్షిస్తూ
ప్రతి దినం క్రీస్తు కొరకు ప్రయాసపడుతున్న ఎడిటర్ కనకరాజు
దంపతులకు నా హృదయపూర్వక అభినందనలు



**మన్యం పాపారావు**
(గ్రేటర్ విశాఖ ఇండస్ట్రియల్ ఎస్టేట్)



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*